వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 అక్టోబర్ 2023

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

పులివెందుల, అక్టోబరు 20, ప్రభాతవార్త :



మోడల్‌టౌన్‌లో భాగంగా పులివెందుల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఓఎస్డీ అనీల్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాడా కార్యాలయంలో మోడల్ టౌన్ అధికారులు, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సిటీ సెంట్రల్ షాపింగ్ కాంప్లెక్స్, ఉలిమెళ్ల చెరువు సుందరీకరణ పనులు, మినీ సెక్రటేరియట్, జంక్షన్లను ఆధునికీ కరణ, తదితర అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏవో ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, ఏడీ శ్రీకాంత్‌రెడ్డి, ఈఈలు సిద్దారెడ్డి, విజయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ రోజున అలంకారములో అమ్మవారు

బద్వేలు ప్రభాత వార్త

అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దసరా సందర్భంగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నాల్గవ రోజు గురువారం పూజా కార్యక్రమానికి ఉభయ దాతలుగా వెంకటేశ్వరరావు, శంభుపసాద్, సుబ్బారెడ్డి, వీరారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, గంగాధర్, మోహన్‌బాబు, చెన్నారెడ్డి పాల్గొన్నారు.



### రాజంపేట పార్లమెంటు జిల్లా టిడిపి అధ్యక్షులు

## చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రమాణ స్వీకారం

### ఏడు నియోజకవర్గాల నుంచి హాజరైన టిడిపి శ్రేణులు





మదనపల్లె, అక్టోబర్ 20 ప్రభాతవార్త :

రాజంపేట పార్లమెంటు అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన చమర్తి జగన్‌మోహన్‌రాజు శుక్రవారం ప్రమాణ స్వీకార కార్యక్రమం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి, టిడిపి పొలెట్‌బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కిషోర్‌కుమార్‌రెడ్డి, దొమ్మలపాటి రమేష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలనను కొనసాగిస్తోందని ఎన్నికలకు ఆరు నెలలు సమయం మాత్రమే ఉందన్నారు. వైసిపి అరాచకపాలనను తరిమికొట్టేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ ప్రభుత్వంలో రాజు క్షత్రియులకు ఎలాంటి పదవులును ఇవ్వలేదని తెలిపారు. విద్యాసంస్థల అధినేత జగన్‌మోహన్ రాజును జిల్లారాజంపేట టిడిపి అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ పదవి చేపట్టిన రాజు పార్టీని పటిష్టపరచాలని సూచించారు. వైసిపి వారు ఎన్ని కేసులు పెట్టిన బయపడేప్రసక్తే లేదన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని వైసిపి మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు ఇలాంటి కేసులు పెట్టి జైలకు పంపడం ఖాయమన్నారు. పుంగనూరు, అంగళ్ళు అల్లర్లవిషయంలో పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలో ముఖ్యనాయకులపై అక్రమ కేసులు బనాయించి సుమారు 70రోజులు పాటు జైలులో పెట్టారని తెలిపారు. అక్రమ కేసులు, జైలు, బెయిల్ తప్ప రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ఒక్క కార్యకర్త కూడా భయపడకుండా వైసిపిలోకి వెళ్ళలేదని అన్నారు. వైసిపికి కంటే పదిరెట్టు అధికంగా టిడిపి బలంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు, జగన్‌మోహన్‌రాజును శాలువులతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయుడులు, రైల్వే కోడూరు ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌నాయుడు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌బాబు, నరసింహా ప్రసాద్, మద్దిపట్ల సూర్యప్రకాష్, ఆర్‌జె.వెంకటేష్, సుబ్రమణ్యంరాజు, పర్వీన్‌తాజ్, దొరస్వామి నాయుడు, సురేంద్రయాదవ్, ఎస్ఎ.మస్తాన్, పఠాన్‌ఖాదర్‌ఖార్, ఎస్ఎం.రఫి, గుత్తికొండ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

### - స్పందన కార్యక్రమంలో అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం

### - ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, అక్టోబరు 20, ప్రభాతవార్త



జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదు లకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, ఆర్డీవో రంగస్వామి, స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ మరియు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలు గ్రామాల్లోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో జగనన్నకు చెబుదాం మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల ముంగిటకు ప్రభుత్వం పథకాలు చేరడం జరుగుతోందన్నారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం రామాపురం మండలానికి రావడం జరిగిందని ప్రజలు తమ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చు న్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి, ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, తహసీల్దార్ ఆఫీస్ ఎంపీడీవో హైదర్‌వలీ, ఎస్సై కొండారెడ్డి, సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి అక్టోబర్ 20, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలుతోనే పేదల అభివృద్ధి జరుగుతుందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి మున్సిపాలిటీ ఎస్ ఎన్ కాలనీ పరిధిలో ఉదయం 7 గంటలకే మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, కౌన్సిలర్లు పోలంరెడ్డి విజయ,మిట్టా గీత లుతో కలసి శ్రీకాంత్ రెడ్డి గడప గడప కు మన ప్రభుత్వంను ప్రారంభించారు. ఎస్ టి కాలనీ, తిరుపతి నాయుడు కాలనీ,గొల్లపల్లె, మిట్టావాండ్లపల్లె, దేవర దిన్నెపల్లె లలో ప్రతి ఇంటి గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలనడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడం లేదని దృష్టికి తీసుకొచ్చినవారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. వీధులలో నెలకొన్న సనస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు.సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందన్నారు. ఎన్నికలలోనూ, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శంగా సీఎం జగన్ నిలుస్తారన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్ కల్పించారని గొల్లపల్లె ,దేవర దిన్నెపల్లె ప్రజలు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆనందం వ్యక్తం చేశారు. గొల్లపల్లె ,దేవర దిన్నెపల్లెలలో దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాంత్ రెడ్డికి ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు లభించాయి. బీసీలంటే బ్యాక్ బోన్ అని, బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని, బీసీలంటే వెన్నెముక అని సీఎం జగన్ నిరూపించారని ఆయా ప్రాంతాల ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట స్పష్టం చేశారు. మంత్రివర్గం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీ కుటుంబం జన సముద్రంలా ఉందని, 82వేలమంది బీసీలు రాజకీయ సాధికారత తో పదవుల్లో ఉన్నారని, బిసిల హృదయంలో జగన్, జగన్ హృదయంలో బిసి లము ఉన్నామని గొల్లపల్లె, దేవర దిన్నెపల్లెప్రజలు తెలిపారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, అశోక్ రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, మురికినాటి వెంకట్రామిరెడ్డి, సుగవాసి శ్యామ్, జావీద్, అమీర్, మున్సిపల్ ఆర్ఐ మల్లికార్జున సుధాకర్ నాయక్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన రహదారి

### - దెబ్బతింటున్న వాహనాలు

### - పట్టించుకోని అధికారులు



బద్వేలు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బద్వేలు నుంచి కడపకు వెళ్లే రహదారి దయనీయంగా మారింది. గుంతలమయంగా మారిన ఈ రహదారిలో వాహనాలు వెళ్లాలంటేనే వాహనదారులు ఆందోళనకు చెందుతున్నారు. లక్షలు రూపాయలు వెచ్చించి వాహనాలు కొని రోడ్డుపైకి వస్తే ఇలా గుంతలమయంగా మారిన రోడ్డుపై వాహనం దిగితే పూర్తిగా సాకబ్‌జాలు, కట్టలు దెబ్బతిని వాహనాలు తెచ్చిన కొద్దిరోజులకే షెడ్డుకు చేరుతున్నాయి. బద్వేలు నుంచి మొదలుకుని అబ్బు సాహెబ్ రోడ్డు వద్ద , పుట్టాయపల్లె క్రాస్ వద్ద, వెంకటశెట్టిపల్లె, బోయినపల్లె వద్ద రోడ్లు దయనీయంగా మారాయి. నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్లపై వెళుతున్నప్పటికీ అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు బాగుందని వేగంగా వాహనాలు వెళితే గుంతల వద్దకు వచ్చే లోపు ఒక్కసారి టైర్లు గుంతలో పడితే ప్రమాదాలు జరగవచ్చు లేకపోతే వాహనాలు దెబ్బతినే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా ఈ రహదారి కొద్ది నెలల క్రితం కాంట్రాక్టర్ వేసినప్పటికీ వర్షాలకు అప్పుడే దెబ్బతినడం చూస్తే నాణ్యతలేకుండా కనపడుతోంది. కానీ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వాహనదారులు మండిపడుతున్నారు. వాహనాలు దెబ్బతింటున్న ప్పటికీ, వాహనదారుడు పూర్తిగా నష్టపోతున్నా అధికారులు పట్టించుకోక పోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వాహనాలకు మాత్రం రోడ్ ట్యాక్స్ పేరుతో లక్షల రూపాయలు కట్టించుకుంటున్నప్పటికీ సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. దెబ్బతిన్న రహదారులకు అప్పుడపుడు మరమ్మతులు చేపట్టడం, చిన్నపాటి వర్షాలకే రోడ్లు దెబ్బతినడంతో వాహనదారులు రోడ్డుమీదకు వాహనాలు తేవాలంటేనే భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## ధర్నా చేస్తున్న టీచర్లకు సంఘీభావం తెలిపిన రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి. అక్టోబరు 20, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు చేపట్టిన ధర్నాకు శుక్రవారం రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ధర్నా శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈనెల 19న ఉపాధ్యా యులు పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని ధర్నా చేస్తున్న విషయం సమయంలో రాష్ట్ర సీఎం జగన్ వారంలో అమలు చేస్తానన్న హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత ఉద్యోగుల బాగోగులు మరిచిపోయారని ఆరోపించారు. రమేష్‌కుమార్‌రెడ్డితో పాటు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, రూరల్ అధ్యక్షుడు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

### శ్రీ సరస్వతి దేవి అలంకారంలో

## భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





బద్వేలు అర్బన్, అక్టోబర్20ప్రభాతవార్త

దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం బద్వేలు పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వి.సుబ్బారావు,గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ , ట్రెజరర్ చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీలు సగళా సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలు వైభవంగా నిర్వహించారు. పగలు ఉభయదాతలుగా కీ.శే. ఉరిమి సుబ్బరాయుడు సతీమణి కీ.శే. సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు, మెంటా వెంకట నాగేశ్వరరావు, సతీమణి లక్ష్మినారాయణమ్మ, కుమారుడు వెంకట నాగేంద్ర, సతీమణి సౌజన్య కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాత్రి విద్యాదాత, పుస్తక స్వరూపిణి, సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా కీ.శే.ఉరిమి సుబ్బరాయుడు, సతీమణి కీ.శే. సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు పుట్టారామయ్య సతీమణి రాజమ్మ కుటుంబ సభ్యులకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక బ్యాండు మేళ తాలాలతో ఆహ్వానం పలుకుతూ అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి గుడి ఉత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా విశేష సంఖ్యల భక్తులనడుమ జై వాసవాంబ, జై వాసవాంబ అంటూ వైభవంగా గుడి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, జిల్లా జనరల్ సెక్రటరీ దేవతి లలిత, శిరీష, సెక్రటరీ ధనమ్మ, బచ్చు పార్వతమ్మ, బచ్చు నాగలక్ష్మి, పేర్ల కళ్యాణి, వందవాసి ధనమ్మ, పద్మ, వరలక్ష్మి వెంకటసుబ్బమ్మ, శారద, విజయలతో పాటు యువజన సంఘం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

బద్వేల్ అక్టోబర్ 20, ప్రభాతార్త



దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డి,సి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ మున్సిపల్ చైర్మన్ వాకమల రాజగోపాల్ రెడ్డి ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందర్ రామిరెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు బంగారు శీనయ్య పలువురు వైసీపీ నాయకులు వారికి అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజాపలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు, అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పలువురు నాయకులకు ఆలయ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్ సెక్రటరీ రమేష్ కమిటీ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 20, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో శ్రీదేవి వనవిహారినీ దేవి అలంకారం



ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 20, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో శ్రీదేవి వనవిహారినీ దేవి అలంకారం

### చంద్రబాబు అక్రమ అరెస్టుపై

## ప్రజలందరు తిరగబడి.. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం

### - మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి

2లో

# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుతో నేను

## – టీడీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, అమీర్‌బాబు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 20, ప్రభాతవార్త**

కడప నగరంలోని రామారాజు పల్లె వినాయకుడు గుడి వద్ద నుంచి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు పైన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ తెదేపా సీనియర్ నాయకులు, తెదేపా కడప నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, మాజజీ సింగల్ విండో అధ్యక్షులు జి.మన్ మోహన్‌రెడ్డి శుక్రవారం బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో జరిగిన మహానాడులో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఆరు మేనిఫెస్టో పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్తు ఛార్జీలను పైసా కూడా పెంచే ప్రసక్తే లేదని చెప్పడం జరిగిందని సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో ఆయన అధికారంలోకి రాగానే ప్రజలకు ఉపయోగపడే రీతిలో పాలన సాగిస్తారన్నారు. పేద వారిని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబునాయుడు మేనిఫెస్టో తయారు చేశారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### చంద్రబాబు అరెస్టుపై

# ప్రజలు తిరగబడి వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం

## ఎమ్మెల్సీ బిటెక్ రవి



**పులివెందుల, అక్టోబరు 20, ప్రభాతవార్త**

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడుపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా అక్రమ అరెస్టు చేశారని, దీనిపై ప్రజలందరు తిరగబడి.. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ముందుకు రావాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సింహాద్రిపురం మండలం లోని బిదినంచెర్ల పంచాయతీలో బాబతోనేను.. ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీటెక్ రవి ఇంటింటికి వెళ్లి ంద్రబాబు అక్రమ అరెస్టుపై క్షుణ్ణంగా వివరిస్తూ కరపత్రాలు పంచి ప్రజానీకంతో మాట్లాడుతూ సంఘీభావంగా ముందుకు కదలిరావాలని గ్రామస్థులను కోరారు. అనంతరం ప్రజావేదిక కార్య క్రమం నిర్వహించారు. ప్రజలే ఇది అక్రమ అరెస్టు అని బాహాటంగా చెబుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వాన్ని విమర్శి స్తున్నట్లు తెలిపారు. ఏ గ్రామంలో చూసినా టీడీపీకి ఓట్లు వేస్తాం.. చంద్రబాబును సీఎం చేస్తాం అని ప్రజలు అంటున్నారన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్‌రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి ప్రకాష్‌రెడ్డి, బూత్ ఇన్‌ఛార్జి పవన్‌కుమార్‌రెడ్డి, వెంకట రామిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పునరావాస గ్రామాల తరలింపు

## – ఇంటి స్థలాలను పరిశీలించిన ఏపీఎండీసీ ఎండీ వీజీ వెంకటరెడ్డి



**ఓబులవారిపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త**

మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న మూడు గ్రామాలు తరలింపు యుద్ధ ప్రాతిపదికన జరగాలని ఏపీఎండీసీ ఎండీ వీజీ వెంకటరెడ్డి సూచించారు. శుక్రవారం మంగంపేట కమిటీ హాలులో నిర్వహించిన గ్రామస్థుల సమావేశంలో ఆయన గ్రామస్థులనుద్దేశించి మాట్లాడుతూ గ్రామస్థులు సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పునరావాస గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి త్వరలో పరిహారం మంజూరు చేస్తామని ఆయన సానుకూలంగా స్పందించి గ్రామస్తుల సమస్యలను విడతల వారీగా పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే గ్రామస్తులు సర్దుకోవాలని గ్రామాలను మండలంలోని ఆదర్శ పంచాయతీగా ఈ మంగంపేట తీర్చిదిద్దిస్తామన్నారు. ఇంటి స్థలాలు పరిశీలించి దళితులకు సంబంధించిన లేఅవుట్‌లు పరిశీలించారు. కొంత మంది అభ్యంతరాలు తెలిపారని వాటిని పరిశీలించి ఏపీఎండీసీ అధికారులతో సమా వేశమై పదున్నైన ప్రదేశంలో ఇచ్చేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

**ఎండీపై ఫైర్ అయిన ప్రజలు**

ఎండీ వెంకటరెడ్డిపై జనం ఫైర్ అయ్యారు. మీటింగ్ తరుత దళితులు మరియు అగ్రహారం ప్రజలు మరియు గుత్తి ఒట్టాల ప్రజలు వందల సంఖ్యలో ఎండీతో మాట్లాడాలని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురుచూసి వారికి ఎటువంటి సమాధానం ఇవ్వకుండా లేఅవుట్లు ఇంటి స్థలాల వద్దకు వెళ్లి ఆ తరువాత మళ్లీ వస్తానని కోడూరుకు ఎమ్మెల్యే కొరముట్లతో కలిసి వెళ్లారని మా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని ఎండీపై మండిపడ్డారు. తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అగ్రహారం మంగంపేట దళిత గ్రామాలు, గుత్తికొట్టాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరచుకోవాలి

## – ఎంఎస్ఓ నాగరాజ

**గోపవరం, అక్టోబర్ 20 ప్రభాతవార్త ;**

ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని మండల ప్రత్యేకాదికారి డాక్టర్ మర్రి పాటి నాగరాజ అన్నారు స్థానిక ఎంపిడిఓ కార్యాలయపు సభా భవనంలో శుక్రవారం వారపు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి అకుంఠిత దీక్షతో పని చేసినపుడే గ్రామీణా భివృద్ధి సాధ్యం అవుతుం దన్నారు. జగనన్న గృహ నిరా ్మణం, సోక్‌పిట్స్, వ్యక్తిగత మరుగుదోడ్లు, ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్, ఆడుదాం ఆంధ్రా, వ్యవసాయ అనుభంద శాఖల ప్రగతి, ఉపాది హామి డ్రిప్ ఎరిగేషన్, స్ప్రింక్ లర్స్, గడప గడప మన ప్రభుత్వ పథకాలు, నాడు నేడు, బాల్య వివాహాలు, తాగు నీరు, విద్యుత్ సమస్యలు, జగనన్నకు చెపుదాం, ప్రస్తుత పైర్ల సాగు, లాంటి అంశాలపై సమీక్ష నిర్వ హించరు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి షేక్ హసీనా పలు అంశాలపై ప్రసం గించారు. కార్యక్రమంలో వ్యవసాయది కారి అరవింద నాయక్ కార్యదరు ్శలు విజయకుమార్ శ్రీనివాసుల్‌రెడ్డి, నిఖిత, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.



IN THE COURT OF THE CHIEF JUDGE: CITY CIVIL COURT, AT HYDERABAD
I.A. No. 1927 of 2023
In
A.S.S.R No. 7258 OF 2023
Between:
**M/s. Fantoosh India**
Rep by its Managing Partner,
**Mr. Sailesh Srivastava.**
...Petitioner/Appellant/Plaintiff
And
**M/s. Frizbee** Rep. by its Proprietor Abdul Salam Shaik AND OTHERS
....Respondents/Defendants
To,
1. **M/s. Frizbee** Rep. by its Proprietor Abdul Salam Shaik, Situated at Shop No.13/412 & 413, Muni Rao Street, Cuddapah Town, CUDDAPAH District. A.P.
**Also at**
2. **Abdul Salam Shaik,** R/o Flat No. 501, Sai Kripa Apts, Ashok Nagar, Kurnool. A.P.
3. **Abdul Salam Shaik,** Proprietor of M/s. VIRUS, Situated at Shop No.40-321--59, B.A. Arcade, Opp Bajaj Service Centre, Abdullah Khan Estate, Kurnool. A.P.
Whereas the above named petitioner/ APPEALLANT filed the above I.A No. 1927 of 2023 in ASSR No. 7258 of 2023 praying the Hon'ble court to condone the delay of 32 days in filing the appeal against. the said I.A is posted to **31-10-2023.** That you are hereby directed to appear before the said court at **10:30 am,** if you failed to appear on that day either in person or through Advocate, the matter will be heard ex-parte.
// BY ORDER OF THE COURT //
**AJAY KUMAR, Advocate**
R/o Flat No.2-F, II floor, D.No.4-1-1233, Subhodaya Apt, Boggulkunta, Hyderabad-01.
**(M) 9493978813.**

# ఆంధ్రులు సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండాలి

## -ఎమ్మెల్యే రాచమల్లు

**రాజుపాళెం, అక్టోబర్20, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని ప్రతి గడప లో ప్రతి కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిని తెలుసుకొని వారి సచివాలయాల పరిదిలోని ఆరోగ్య శిభిరంను ఏర్పాటు చేసి 90 రకాల వైద్యపరీక్షలు, 170 రకాల మందులు, ప్రత్యేక వైద్యనిపుణులు ప్రతి రోగిని పరీక్షించి మెడికల్ కేసు సీట్‌లో వైద్యం చేయించు కొన్న వివరాలు, పరీక్ష ఫలితాలు, అందించిన వైద్యం వాడిన మందులు పొందుపరిచి తదుపరి చేయు వైద్యం చేయులకు దోహదపడే విధంగా ఒక సంచిలో పెట్టి రోగికి అందించి సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే సంకల్పంతో చేపట్టిన కార్యక్రమమే ఈ జగనన్న ఆరోగ్యసురక్ష అని ఎమ్మెల్యే రాచమల్లు తెలిపారు. మండల పరిధిలోని వెలవలి గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యర్రకమం నిర్వహించారు. ఈ కార ్యక్రమంనకు ముఖ్య అథిదిగా ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాదరెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి పాల్గోని వైద్యసేవలను పరిశీలించారు. జగనన్న తలపెట్టిన ఈకార్యక్రమంతో సేవాదృక్ప దం తో విధుల పట్ల అంకిత భావంతో అయిదు కోట్ల ఆంధ్రులను సంపూర్ణ ఆరోగ్య వంతులుగా చేస్తారని తనకు సంపూర్ణ విశ్వాసం ఉన్నదని తన అభిప్రాయంను తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మహా బూబ్‌భాష, గోవర్ధనరెడ్డి, మండల వైసిపి నాయకులు రాజా రామ్మోహన్‌రెడ్డి, వెలవలి రాజశేఖరరెడ్డి, వెంకటరెడ్డి, జ్ఞానానందు, గౌతంరెడ్డి, శివనాగిరెడ్డి తాసిల్దార్ ఇందిరారాణి, ఎంపిడిఓ వెంకటరెడ్డి, డాక్టర్లు మంజుల, నిఖిల, నజీర్‌భాష, ప్రతాపరెడ్డి, హేమంత్, వెంకటేశ్వరరెడ్డి సచివాలయ అధికారులు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**రాజుపాళెం, అక్టోబర్20, ప్రభాతవార్త**



మండల పరిదిలోని వెలవలి గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిటిపి పనులు చేయు ఉత్తరప్రదేశ్‌కు చెందిన నసీం (21) యువకుడు మృతి చెందాడు. ఈవిషయమై యస్ఐ రాజగోపాల్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలిపారు. వివరాలలోకి వెళ్ళితే పిటిపి పనులు ముగించుకొని తిరిగి ప్రొద్దుటూరుకు వెళ్ళ సమ యంలో తన మోటారుబైక్‌అదుపు తప్పి ప్రమా దానికి గురై చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించు సమయంలో మృతిచెందినట్లు తెలిపారు.

# ఎర్రముక్కపల్లెలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 20, ప్రభాతవార్త**



కడప నగరం ఎర్రముక్కపల్లె బాల వికాస్ స్కూలు వెనక గేటు వీధిలో దసరా నవరాత్రి ఉత్స వాల సందర్భంగా అమ్మవారి పీఓపీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్స వాల 1వ వార్షికోత్సవం ఈనెల 15 నుంచి అత్యంత వైభవోపేతంగా కన్నుల పండువగా శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పలు రకాల అమ్మ వారి అలంకారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్లు ఎస్.యశ్వంత్, మహేశ్వర్‌రెడ్డి, సాయిగణేష్, సుబ్బరాయుడు, నవీన్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి లాగా విజయదుర్గా అమ్మవారి విగ్రహాన్ని మొత్తం మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసి 9 రోజుల పాటు ఉత్స వాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఉద్యోగులను వేధిస్తే పుట్టగతులుండవు

## – తెదేపా సీనియర్ నాయకులు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 20, ప్రభాతవార్త**



సీపీఎస్, జీపీఎస్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని ఉద్యోగులను వేధిస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవని తెదేపా సీనియర్ నాయకులు ఆలంకాన్‌పల్లె లక్ష్మిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలు ఇచ్చిన హామీని తక్షణం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ అమలు విధానంపై తమ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగులకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, సహాధ్యక్షుడు రవికుమార్, సీపీఎస్ జిల్లా కన్వీనర్ సుదర్శన్‌లు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఓబుల్‌రెడ్డి, యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు రమణ, ఎజాజ్ అహ్మద్, పర్వీన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూతు ఆరోగ్యమేరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, సీపీఎస్ జిల్లా కోకన్వీనర్లు అయ్య వార్‌రెడ్డి, కరీముల్లా, ఆర్‌యూపీపీ జిల్లా ట్రెజరర్ బాల నరసింహులు, ప్రముఖ జాతీయ ఉర్దూ కవి సర్తాజ్ ఫైజీ, ప్రముఖ ఆధునిక కవిమజ్జారి చెన్నకేశవులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు అన్యాయం

## – బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవ శంకర్‌రావు

**కడప వైద్యవిభాగం, అక్టోబరు 20, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఆమోదింప జేసుకున్న మహిళా రిజర్వేషన్ మహిళా రిజర్వేషన్ బిల్లులో దేశంలోని మహిళల్లో 50 శాతానికి పైగా ఉన్న ఓబీసీ మహిళలకు తీరని అన్యాయం జరిగిందని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశవ శంకర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక హరిత హోటల్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారిక లక్ష్యంగా బిల్లును ప్రవేశపెడతామన్న ప్రభుత్వ వాదనలో పస లేదన్నారు. ఓబీసీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం కోటా కల్పించాలని సూచించారు. 2024 సాధారణ ఎన్నికల్లోనే అమలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్న వరపు నాగమల్లేశ్వరరావు, జిల్లా కడప అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్, నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములగాని త్రివిక్రం యాదవ్, జయశ్రీ, పస్తం అంజి, నరసింహ పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు – రాజుపాలెం రోడ్డులో శుక్రవారం కాసిరెడ్డినాయన దేవాలయం వద్ద పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు 2 బ్యాగులను వదిలి పరారైనట్లు ఎస్సై చిరంజీవి, శివప్రసాద్ తెలిపారు. బ్యాగులను పరిశీలించగా రూ.1.20 లక్షలు విలువైన అక్రమ మద్యం బాటిళ్లు ఉన్నట్లు వారు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తమ సిబ్బంది కలిసి గాలించినా వారి ఆచూకీ కనిపించలేదన్నారు. మద్యం స్వాధీనంలో కృషి చేసిన పోలీసు సిబ్బందికి నగదు రివార్డులు కూడా అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగట్టాలి



**ప్రొద్దుటూరురూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక విధానాలపై పాత అమృతానగర్లో ఆయన శుక్రవారం రెండవ రోజు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. రాబోయే ఎన్నికలలో ప్రస్తుత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, అమృతానగర్ ప్రభావతి, అమృతా నగర్ మసీద్ ప్రెసిడెంట్ నాయబ్ రసూల్, తోకల సాయన్న, ఆకుల జగదీష్, కొనిరెడ్డి దేవిలలిత, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, నక్కలదిన్నె దానియేలు, చెన్నమరాజుపల్లె వెంకటసుబ్బయ్య, కొర్రపాటి సుధాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎంపీ అవినాష్‌రెడ్డి

**ప్రొద్దుటూరురూరల్ అక్టోబర్ 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ ఆటోనగర్ మలుపు వద్ద కల్వర్టుకు అలాగే నాలుగు అడుగుల వెడల్పు తో రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద నుండి 350 మీటర్ల మురుగునీటి కాల్వకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి శుక్రవారం సాయంత్రం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొనగా అనంతరం కొత్తపల్లి పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కల్లూరు నాగేంద్ర, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ, శివచంద్ర రెడ్డి తనకు ఆప్తుడని గత 30 సంవత్సరాలుగా తాము రాజకీయాలలో అన్నదమ్ములుగా మెలిగామని అన్నదమ్ముల నడుమ పొరపొచ్చులు సహజమని, అలాంటి సందర్భాలను టిడిపి పావుగా వాడుకొని తమ మధ్య విభేదాలు సృష్టించాలని చూస్తున్నారని, వైసీపీ పార్టీలో తామందరం సోదరులమని సమస్య తమ వద్దకు వస్తే ఏనాటికైనా ఒకటైతామని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఆరోపణలు చేయటం మానుకోవాలని హితువు పలికారు.

# కౌలు రైతులందరికీ షూరిటీ లేకుండా పంట రుణాలు ఇవ్వాలి

**రాయచోటి. అక్టోబరు 20, ప్రభాతవార్త:**



జిల్లాలో కౌలు రైతులందరికీ షూరిటీ లేకుండానే పంట రుణాలు మంజూరు చేయాలని ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగిమళ్ల రంగారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు కోరారు. ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం రాయచోటి ఏపీజీబీ మేనేజర్‌కు ఏపీ ఐతు సంఘం సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

# సిరిపురి కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎంపీ అవినాష్‌రెడ్డి



**ప్రొద్దుటూరఅర్బన్ అక్టోబర్ 20, ప్రభాతవార్త**

పట్టణంలోని టీబీ రోడ్డు వైఎం ఆర్ కాలనీ మలుపు వద్ద నూతనంగా నిర్మించిన సిరిపురి మున్సిపల్ కాంప్లెక్స్‌ను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, ఖాజా, పలువురు కౌన్సిలర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లా డుతూ, ప్రొద్దుటూరులో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని, ఎన్నడూ లేనివిధంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో కానీ నియోజకవర్గ అభివృద్ధి కానీ ఎక్కడ రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సౌకర్యాల కల్పనలో తాము పెద్దన్న పాత్ర పోషించామని, రానున్న ఆరు నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలోని పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు.

# రాజంపేటలో బిందెసేవ గ్రామోత్సవం

## వాసవిమాతను దర్శించుకున్న ఎంపి, ఎమ్మెల్యేలు



**రాజంపేట అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త**

శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా రాజంపేటలో ఆర్యవైశ్య సోదరులు బిందె సేవ గ్రామోత్స వాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఉపవాసాలతో బంగారు బిందె సేవలో ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు. బిందెసేవ కార్యక్రమంలో భాగంగా గ్రామోత్స వాన్ని నిర్వహించారు. పురవీధుల్లో గ్రామోత్స వం ఘనంగా జరిగింది. తెనాలి నుంచి వచ్చిన కళాకారులు దుర్గామాత, శక్తిస్వరూపిణిలు అలంకాలతో నృత్యం చేస్తూ అలరించారు. దసరా ఉత్స వాల సందర్భంగా ఎంపి పివి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, మున్సి పల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు వాసవిమాతను సందర్శించుకున్నారు. ఎంపికి ఆర్యవైశ్య సంఘం ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మిథున్‌రెడ్డి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపి, ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్, మున్సి పల్ ఛైర్మన్‌లకు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. శుక్రవారం రాత్రి వాసవిమాత సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చారు.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

**ఖాజీపేట అక్టోబర్ 20, ప్రభాతవార్త**



ఖాజీపేట మండలం లోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన జేస్తాది రామసుబ్బయ్య (37) అనే రైతు పురుగు మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... రామసుబ్బయ్య తనకున్న ఎకరం పొలంతో పాటు రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. కొన్నేళ్లుగా ఆశించినంత స్థాయిలో పంట దిగుబడి రాలేదు. దీంతో వ్యవసాయం కోసం చేసిన అప్పులు పెరగడంతో మనస్థాపానికి గురై శుక్రవారం తన పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసు కున్నాడు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు మైదుకూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు. మృతుడికి భార్య ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య ఓబులమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖాజీపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోపవరం ఉప సర్పంచ్‌గా రమాదేవి ప్రమాణ స్వీకారం

**ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 20, ప్రభాతవార్త**



గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్‌గా రమాదేవి శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, గోపవరం సర్పంచ్ మోషే సమక్షంలో ప్రమాణ స్వీకా రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ వైసీపీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో గోపవరం పంచాయతీ ఎన్నికలలో వైసీపీని ప్రజలు విశేషంగా ఆదరించారని, గత 10 సంవత్సరములుగా తమ పార్టీకే ప్రజలు పట్టం కడుతున్నారని ఇది ఆనందకరమైన విషయమన్నారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికలలో మోషే సర్పంచ్‌గా నిలవగా అగ్రవర్ణాల వారికి ఉప సర్పంచ్ పదవి దక్కగా ఆ రోజే అప్పటి ఉప సర్పంచ్ రాఘవ రెడ్డి కి రెండున్నర సంవ త్సరాలు కొనసాగి, తర్వాత బిసి మహిళ రమాదేవికి ఆ పదవి ఇవ్వాలని నిర్ణయిం చామ న్నారు. ఆ తరుణంలోనే ప్రస్తుతం రాఘవ రెడ్డి పదవికి రాజీనామా చేయడం, రమాదేవి ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, గోపవరం సర్పంచ్ మోషే, మాజీ సర్పంచ్ దేవీ ప్రసాద్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవ రెడ్డి, ఎంపీటీసిలు ఓబయ్య యాదవ్, భూసం రవి, ఆసం దస్తగిరి రెడ్డి వార్డు మెంబర్స్ ఆదినారాయణ రెడ్డి, మధు, సిద్దయ్య, కేటశవ, వైసీపీ నాయకులు కొండయ్య, వెంకట రాముడు, సురేష్, శరత్ బాబు, అజీజ్, తిరుమలయ్య, సురేష్, జాకీర్, శివారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను జయప్రదం చేయండి

## ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డెయ్య

**అట్లూరు అక్టోబర్ 20, ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్ వద్ద నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దసరా ఉత్సవాలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి, శరన్నవ రాత్రి మహో త్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త పోతిరెడ్డి రెడ్డయ్య సతీమణి మాజీ మండల ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, రిటైర్డ్ విఆర్ఓ అబ్బిరెడ్డి లు పేర్కొన్నారు, అబ్బిరెడ్డి స్వామి ఆలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాత్రి ఎనిమిది గంటలకు కుడుముల దీన్నే ఈశ్వర్ రెడ్డి చే భజన కార్యక్రమం, 21వ తేదీ శనివారం ఉదయం గణపతి పూజ, 22వ తేదీ ఆదివారం రామచంద్ర భజన కార్యక్రమం, 23వ తేదీ సోమవారం ఉదయం పాత: కాల పూజ. అభిషేకం. చండీ పారాయణం. చండీ హెూమం. మహా పూర్ణాహుతి. మహా మంగళ హారతి. కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 24వ తేదీ మంగళవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం తో పాటు భజన కార్యక్రమాలు అట్లూరు క్రాస్ రోడ్ లోని సోమశిల ముప్పు గ్రామాలైన పురవీధు లలో ఎల్లమ్మ తల్లి .అబ్బిరెడ్డి స్వామి ఆలయం నుంచి ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు, కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. అబ్బిరెడ్డి స్వామి ఆలయం విద్యుత్ దీపాలకర్ణతో జిగేల్ మని లైటింగ్ తో చూపర్లను ఆకట్టుకొంటోంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దున్నుతల విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మారారెడ్డి, ఆలయ పూజారి పవన్ తో పాటు పోతిరెడ్డి నరసింహులు పాల్గొన్నారు,

# గౌతమి కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు




**ప్రొద్దుటూరు అక్టోబర్ 20, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. సందర్భంగా సీనియర్ ఇంజనీరింగ్ విద్యార్థినిలు జూనియర్ విద్యార్థినిలకు ఘన స్వాగతం పలికినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాకాంతం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సులతో మల్టీ టాలెంటెడ్ గా ఎదగవచ్చని, కష్టపడి చదివితే ఉన్నత స్థానాన్ని అందుకోవచ్చని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పట్టణంలోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జయ సత్య హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడం చాలా అదృష్టమని, బాగా చదివి సమాజంలో మంచి పేరు సంపాదించాలని తెలిపారు. అలాగే 2022-2023 విద్యా సంవత్సరానికి గాను ఆకడమిక్ టాపర్‌గా నిలిచిన వారికి నగదు బహుమతిని అందచేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు సుబ్బన్న, జబీర్, యాకుబ్ అలీ, విజయమ్మ, అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థినిల బృందం పాల్గొన్నారు.

# చౌకబియ్యం అందించడంలో జాప్యం తగదు



**ప్రొద్దుటూరు రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

చౌక బియ్యం అందించడంలో జాప్యం తగదని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 7 వార్డు చెందిన దళిత ప్రజలు దాదాపు 300 కుటుంబాలకు గడిచిన మూడు నెలలుగా రేషన్ వ్యాను రాక వాళ్లకు రావాల్సిన చౌక బియ్యం వారికి ఇవ్వక మూడు నెలలుగా అక్కడ ఉన్న స్థానిక కౌన్సిలర్లను సచివాలయంలోని సిబ్బందిని వెళ్లి ఎన్నిమార్లు మొర పెట్టుకున్నా వాళ్ళు ఈరోజు రేపు అంటూ దాటవేస్తూ మూడు నెలలు గడుపు తు న్నారని, ఇందుకు నిరసనగా తమకు చౌక బియ్యం అందించమని తహసిల్దార్ ఆఫీస్ నందు నిరసన తెలిపి తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందించామని వివరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నయ్య బండారు రాజ కులయప్ప మరియు స్థానిక ప్రజలు పుల్లయ్య, చంద్రకళ, నాగన్న దాదాపు 200 మంది దళిత ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర

ములకల చెరువు, అక్టోబరు 20, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండి త్వరగా బెయిల్‌పై బయటకు రావాలని మండల తెదేపా కన్వీనర్ పాలగిరి సిద్ద, శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ సర్పంచ్ రామకృష్ణ అన్నారు. గాంధీ జయంతి రోజున శ్రీకాకుళం జిల్లా రణస్థాలం మండలం, నారువ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో రామసూరి, ఆదినారాయణ, సుందర్ రావు, రమేష్‌లు కుప్పం వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. వీరి సైకిల్ యాత్ర గురువారం రాత్రి ములకలచెరువుకు చేరుకుంది. వీరికి మండల తెదేపా కన్వీనర్ సిద్దతో పాటు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం వీరు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారకన్నారు. రానున్న రోజుల్లో వైకాంపాకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ద, నాయకులు కేవీ రమణ, శివన్న, కేశవలు, రామాంజులు, రమణమూర్తి, సోమశేఖర్, ఆది, ఇమాంషాబ్, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన

కలికిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాలెం పంచాయతీలో శుక్రవారం స్థానిక సర్పంచ్ రెడ్డివారి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గంగయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీలోని గ్రామాల నుంచి 553 మంది హాజరు కాగా వారికి వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 30 మందికి మెరుగైన చికిత్సల కోసం వైద్యాధికారులు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు వారు తమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పౌష్టికాహారం సంబంధించి స్టాల్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలను సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ భాగ్యలత సందర్శించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావడంతో విజయవంతమైంది.కార్యక్రమంలో వైద్యాధికారులు డా.చిన్నరెడ్డప్ప, కావ్యగంధ, రెడ్డిచైతన్య, శ్రావణి, పంచాయతీ కార్యదర్శి గోపీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.అరుంధతి, హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ, హెల్త్ అసిస్టెంట్ షఫీ, సీహెచ్‌వో ఇందిరాదేవి, ఎహెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఫార్మాసిస్ట్ భారతి ఏఎన్ఎం రమాదేవి, సచివాలయసిబ్బంది,వాలంటీర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

– సూపర్‌వైజర్ అరుంధీ

కలికిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.అరుంధతి పేర్కొన్నారు. గుట్టపాలెం పంచాయతీలో శుక్రవారం బాల్య వివాహాలపై ప్రజలకు ఆర్.అరుంధతీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలికను పెళ్లి చేసుకుంటే 2 సంవత్సరాలు కఠిన జైలు శిక్ష, లేదా రూ.లక్ష జరిమానా లేదా ఒరెండు కలిపి విధించవచ్చన్నారు. గృహ హింస, విద్యాహక్కు ఉల్లంఘన గురించి గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలు నేరం గురించి ప్రజలకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనంతరం బాల్య వివాహాల గురించి ప్రభుత్వం అందజేసిన కరపత్రాలను తమ సిబ్బందితో ఆవిష్కరించారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కళావతి, లావణ్య, స్రవంతి, నూర్జహాన్, అంగన్‌వాడీ హెల్పర్ సంపూర్ణ పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో వైద్యసిబ్బంది సేవలు అభినందనీయం

కలికిరి, అక్టోబరు 20, ప్రభాతవార్త:



మండలంలోని పంచాయతీలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మేధావులు సైతం అభినందిస్తున్నారు. ప్రతినిత్యం ఉదయం 8 గంటలకే జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలకు చేరుకొని ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. వైద్యాధికారులు చికిత్సలు చేసిన అనంతరం వారికి మందులు పంపిణీ చేస్తున్నారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తమ గ్రామ పరిధిలో జబ్బులతో బాధపడుతున్న వారిని జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలకు తీసుకొచ్చి వారికి వైద్యసేవలు చేయిస్తూ మళ్లీ వారిని తిరుగు ప్రయాణంలో ఇంటికి కూడా చేర్చుతున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అందిస్తున్న సేవలపై పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలు సంతృప్తి చెందుతూ వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఇందిరాదేవి, ఫార్మాసిస్ట్‌భారతి, హెల్త్ సూపర్‌వైజర్ హేమలత, ఏఎన్ఎంలు రాజేశ్వరి, సరిత, రమాదేవి, పార్వతి, రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సాహిదా, కృష్ణకుమారి, మరికొందరు ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరస్వతి అలంకరణలో అమ్మవారు

రామసముద్రం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



మండలంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారికి సరస్వతి అలంకరణ చేసి శుక్రవారం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదే విధంగా దుర్గాలమ్మ, చౌడేశ్వరీదేవి, మారెమ్మ బోయకొండ గంగమ్మలకు అలంకరణలుచేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.పలు శక్తి ఆలయాల్లో ప్రత్యేక పూజలు స్థానిక మహిళలు నిర్వహించారు. మండలంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, వినాయకస్వామి, ఆంజినేయస్వామి ఆలయాలకు వచ్చిన భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు భజనలు నిర్వహించారు.

## తనే గోడను పడగొట్టుకున్నాడు

నందలూరు, అక్టోబరు 20 ప్రభాతవార్త

తనే గోడను పడగొట్టుకుని అగ్రవర్ణాలపైన తోసి దళితులకు, అగ్రవర్ణాల మధ్య మనస్పర్ధలు మడగలం శ్రీనివాసులు చేస్తున్నారని పుల్లంపేట గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ సుమతి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎండిఓ చాంబర్‌లో పలువురు దళితులతో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుల్లంపేట బస్టాండులో సొసైటి స్థలంలో నిర్మించిన గోడను అగ్రవర్ణాలవారు వారి అనుచరులే పడగొట్టారని మడగలం ఆరోపించడం వాస్తవం కాదని ఆమె పేర్కొన్నారు. మడగలం శ్రీనివాసులు తెలుగుదేశానికి చెందినవారని, గతంలో సరస్వతమ్మ మంత్రిగా ఉండగా తెలుగుదేశంలో ఉన్నారని సుమతి ఆరోపించారు. అంతేగాకుండా మడగలం శ్రీనివాసులుపైన పలు ఆరోపణలు చేస్తూ విరుచుకుపడ్డారు. ఈ సమావేశంలో పలువురు దళితులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యసురక్ష విజయవంతంపై అభినందనలు

వైసిపి మండల నాయకులు

రామసముద్రం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వైసిపి మండల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాని ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతంకు కృషి చేసిన డాక్టర్లు, సిబ్బంది, ఎంపిడిఓ నారాయణస్వామి, తహశీల్దార్ దైవరాజన్, డిటి శ్రీనివాసులు, ఎస్ఐ చంద్రశేఖర్‌లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నడింపల్లిలో జరిగిన చివరి జగనన్న కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకొన్నారు. ఈకార్యక్రమంలో బిపి, షుగర్, గల్ల, కంటి పరీక్షలతో పాటు మలేరియా, డెంగ్యూ, పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలో ఇప్పటి వరకు వేలాది మంది వివిధ పనరీక్షలు చేసుకొన్నారని జగనన్న చేపట్టిన సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ లీల, ఇతర అధికారులను జడ్పిటిసి సిహెచ్‌రామచంద్రారెడ్డి, ఎంపిపి కుసుమకుమారి, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైసిపిజిల్లా మాజీ ఈసి మెంబర్ కొండూరు క్రిష్టారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ నందరెడ్డి, మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడ్,. వైస్ ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి-2 గంగాధర్‌నాయుడు, నాయకులకు, కార్యకర్తలకు, సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడీ ఏఎన్ఎం సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## మిట్స్‌లో ఏంపిఏ, ఏంబిఏ విద్యార్థులకు అవగాహన సదస్సు

కురబలకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



అంగళ్ళు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్‌కళాశాలలోని ఏంసిఏ, ఏంబిఏ విద్యార్థులు రోలన్‌ఆఫ్ నాలెడ్జ్ మేనేజిమెంటు సక్సెస్‌పై అవగాహన సదుస్స నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ సుదాబత్తుల విజయకుమార్, ఛైర్మెన్ సుదాబత్తుల గ్రూప్ మరియు సుధామ పౌండేషన్ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాల్లోనూ జ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. న్యూస్‌పేపర్ ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదివితే మన చుట్టూ జరిగే పరిణామాలు అర్థమై జ్ఞానం పొందుతారన్నారు. ప్రస్తుతం ఎవరూ చూసినా మొబైల్‌పోన్‌పై మొగ్గుచూపుతు న్నారని అలా కాకుండా స్వయంగా వారి వారి స్నేహితులను కలుసుకొని నేరుగా విషయాలను పంచుకోవడం కొత్త ఆలోచనలకు నాంది పలకవచ్చునన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని సాధించేందుకు కావాల్సి న అన్ని అంశాలను ముందుగానే అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పార్క్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఏంబిఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, ఏంసిఏ విభాగాదిపతి డాక్టర్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో రోడ్డుభద్రతపై అవగాహన సదస్సు

సిఐ శివాంజనేయులు

కురబలకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళు గ్రామంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు సేఫ్టీపై అవెర్నెస్ ప్రోగ్రాంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐ శివాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి శ్రేయస్సును కాపాడడానికి రహదారి భద్రత ముఖ్యమని అందరూ రహదారి భద్రతా ప్రమాణాలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. వాహనం నడుపుతున్న డ్రైవర్, పాదచారాలు ముఖ్యంగా తప్పనిసరిగా రోడ్డు నియమాలు పాటించాలన్నారు. నడిచేవారు క్రాసింగ్‌లను చూసి ఉపయోగించడం చాలా ముఖ్యమన్నారు. మరణాలతో పోల్చితే సహజ మరణాల కన్నా ప్రమాదాల మరణాలు అధికంగా ఉన్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్, కారు సీటుబెల్టులు ఉపయోగించాలన్నారు. జీబ్రా క్రాసింగ్ ఉన్న ప్రదేశాలలో రోడ్డు దాటాలన్నారు.కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ అధ్యక్షులు ద్వారకనాథ్, వైస్‌ప్రిన్సిపాల్ రామనాథం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయండి

రామసముద్రం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి మునుస్వామినాయక్‌కు అంగన్‌వాడీ సిబ్బంది తల్లులకు పుడ్ ఇచ్చే విధానంలనో పాతపద్దతినే అవలంభించాలంటూ వినతి పత్రం ఇచ్చారు. పేస్‌యాప్ విధానంలో సెల్‌పోన్లు సక్రమంగా లేనక నెట్‌వర్క్ సరిగ్గా అందక చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దుచేసి టిహెచ్ఆర్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ జి.చంద్రశేఖర్, విఆర్ఓ శేఖర్, ఆర్‌బికే ఛైర్మెన్ క్రిష్ణమూర్తి, విఆర్ఏ సునీత, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ

వేంపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త :



మహిళాభివృద్ధికి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ఎంతో దోహదపడుతుందని వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సునీత తెలిపారు. శుక్రవారం వేంపల్లెలోని 6వ సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. అలాగే పౌష్టికాహార పదార్థాల ఫుడ్‌స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18ఏళ్లు నిండక ముందే బాల్య వివాహాలు చేయకూడదని తెలిపారు. అలా చేయడం వల్ల ఎదురయ్యే దుష్పపరిణామాల గురించి వివరించారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో లక్ష్మి, సూపర్‌వైజరు నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, మహిళా పోలీసు సునీత, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పలు రకాల రుణాలతో ఆర్థికంగా ఎదగాలి

– డీడీ రంగయ్య

తంబళ్లపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె పెద్దమండెం మండలంలోని రైతులు ఎన్.ఎల్.ఎన్.ఎంఎన్.ఎల్.ఎం స్కీంల ద్వారా పలు రకాల సబ్సిడీ రుణాలు పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మదనపల్లి పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ రైతులు పీఎంఈజీపి పథకంలో పాడియావులు లక్షకు 35000 సబ్సిడీతో రుణాలు పొందాలని అదే విధంగా ఎన్ఎల్ఎం పథకంలో కోటి రూపాయల వరకు 50 శాతం సబ్సిడీతో గొర్రెలు, పందులు, అరటికోళ్ల పెంపకం చేపట్టాలన్నారు. ఈ పథకాలకు హేచరీస్, బ్లూడర్, తదితర సామాగ్రి కోళ్ల పెంపకానికి పంపిణీ చేస్తామన్నారు. అదే విధంగా పాడిపశువులకు దానామృతం, చాప్ కట్టర్లు, ఫౌడర్ సీడ్స్, నాలుగు కోతల మొక్కజొన్న విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. అన్ని రకాల వాటిపై అధిక శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతోందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ సుమిత్ర, మండల పశువైద్యాధికారిణి సృజనశ్రీ,రెండు మండలాలకు చెందిన పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



వేర్వేరుకారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌కు చెందిన నాగిరెడ్డి కుమారుడు రమేష్ (28) మణప్పురం గోల్డ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇతను మూడు నెలల కాలానికి సంబంధించిన లావాదేవిల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన మణప్పురం అధికారులు మొత్తం పరిశీలించగా 180 గ్రాముల బంగారం తక్కువగా వున్నట్లు నిర్ధారించారు. ఈ మొత్తం బంగారంను బ్రాంచ్‌లో పనిచేసే ప్రతి ఉద్యోగిపై అనుమానం వ్యక్తం చేస్తూ విచారణ చేపట్టారు. దీంతో పాటు 180 గ్రాముల బంగారంను ఉద్యోగులందరూ కలిసి ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతో రమేష్ అనవసరంగా తనకు భారం మోపుతున్నారని మనస్థాపం చెంది గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే నిమ్మనపల్లి మండలం నాగంవారిపల్లికి చెందిన మల్లికార్జున భార్య సి.సంధ్య (23) కడుపునొప్పి తాళలేక యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. అమెను 108లో జిల్లా ఆస్పత్రికి తరలించిచికిత్సలు చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి

సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్

పీలేరు, అక్టోబరు 20 ప్రభాతవార్తః



స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం సీపీఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీల కష్ణానది జలాలను కేటాయించింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు తెలంగాణకు 299 టీఎంసీ లను కేటాయించడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కష్ణ నీటి వివాదం సష్టించి రానున్న తెలంగాణ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మోడీ సర్కారు షాపులు కదుపుతున్నది. అందుకు అనుగుణంగా కష్ణా జలాల పున: పంపిణీపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. బ్రిజేష్ కుమార్ అవార్డును ఇంతవరకు నోటిపై చేయని పరిస్థితుల్లో ఆంధ్ర తెంగాణ రాష్ట్రాల మధ్య జలాల పంపిణీ భాధ్యతను మళ్లీ అదే ట్రిబ్యునల్‌కు కేంద్రం కట్టబెట్టడం గమనార్హం. నాలుగు రాష్ట్రాలు కలిపి కొత్త ట్రిబ్యులను ఏర్పాటుచేయాల్సి ఉండగా ఆంధ్ర, తెలంగాణాకు మాత్రమే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటును పరిమితం చేయటం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొ్రటే ఇదే అమలైతే తెలంగానలో అనుమతి లేకుండా చేపట్టిన ప్రాజెక్టు అన్ని సక్రమమైపోతాయి. ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుంది. నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరందే పరిస్థితి ఉండదు ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు నీరు అందక తీరని నష్టం వాటిల్లుతుంది. ఇది కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు చేస్తున్న మరో ద్రోహం. ఈఅంశంపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. ఈపరిస్థితుల్లో కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర ప్రజలంతా రాజకీయాలకతీతంగా ఐక్యంగా గళమెత్తాల్సి న తరుణమిది అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అన్నారు.

## ప్రభుత్వం కల్పించే వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పీలేరు,అక్టోబరు 20 ప్రభాతవార్తః



ప్రభుత్వం కల్పించే మెరుగైన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఆశించవచ్చునని స్థానిక సర్పంచి జీతన్‌షఫీ, డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం కోటపల్లె జడ్పీహెచ్ఎస్ నందు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 613 మందికి వ్యాధుల నిర్ధారణ తదుపరి వైద్యనిపుణులతో చికిత్సలు, సలహాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 10 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రెఫర్‌చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహన్‌రెడ్డి, తహశీల్దారు ధనుంజయులు శిబిరాన్ని తనిఖీచేసి సలహాలు, సూచనలు తెలియజేశారు.వైద్యనిపుణులు డాక్టర్లు శివయ్య, జాబిద్, చంద్రశేఖర్‌నాయక్, సతీష్‌కుమార్, దీప సహాయక కంటి వ్యాధి నిపుణులు పాల్గొని రోగులకు చికిత్సలు నిర్వహించారు. పీహెచ్‌సీ తలపుల పారామెడికల్ సిబ్బంది ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, అధికారులు, సచివాలయ, వలంటీర్లు పాల్గొన్నారు.

## దొనకొండమ్మకు ప్రత్యేక పూజలు

చిట్వేలి, అక్టోబరు 20 ప్రభాతవార్త



పాలకపక్షం అక్రమ అరెస్ట్‌తో ప్రతిపక్ష నాయకులు, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా వెంటనే విడుదల కావాలని కోరుతూ చిట్వేలి మండల పరిధిలోని సి.కందులవారిపల్లె పంచాయతిలో దొనకొండమ్మ అమ్మవారికి శుక్రవారం టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు, లారీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. కక్ష్యపూరిత కేసులో భాగంగా మా నాయకుడు చంద్రబాబునాయుడు 43 రోజులుగా రాజమండ్రి జైలులో తీవ్ర మనోవేదనతో అనారోగ్యానికి గురవుతున్నారని, ఆంధ్రప్రదేశ్ కీర్తిని దేశానికి, ప్రపంచానికి తెలిపిన అతనిని ఖైదీ చూపడం వైసిపికే చెల్లిందని అన్నారు. తనమీద మోపిన నిందను తప్పు అని నిరూపిస్తూ సంపూర్ణ ఆరోగ్యంతో చంద్రబాబునాయుడు బయటకు రావాలని కోరారు. జగన్ మోహన్‌రెడ్డి సైకో ప్రభుత్వం నుంచి ఆంధ్ర ప్రజలకు విముక్తి కలి గించాలని దొనకొండమ్మ అమ్మవారిని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీదేవి, ఉపసర్పంచ్ రెడ్డయ్య, ఆలయ ధర్మకర్తలు కాకర్ల కోటేశ్వరరా వు, కట్టా నరసింహులు పెద్దఎత్తున మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డివిజనల్ రైల్వేమేనేజర్ అకస్మాత్తుగా తనిఖీలు

నందలూరు, అక్టోబరు 20 ప్రభాతవార్త

నందలూరు రైల్వే కేంద్రంను గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ మనీష్‌అగర్వాల్ సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్, ఎడిఎన్ మహ్మద్‌తో కలిసి శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా రైల్వేస్టేషన్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం పరిధిలో ఉన్న పర్మినెంట్‌వే కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. వారు సెక్షన్‌లో ఏవిధంగా పనులు నిర్వహిస్తున్నది సంబంధిత అధికారి సురేష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. సేఫ్టీ విషయాల పట్ల అశ్రద్ధ చేయకండని తెలిపారు. లోకో రన్నింగ్ రూంలోని పైలట్‌కు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నది అడిగి తెలుసు కున్నారు. రైల్వే పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

**విలేకరులకు సమాధానం ఇస్తూ:-** రైల్వే నందలూరు మండలంలో పూర్తిగా నిర్వీర్యం చేశారని అడగ్గా అందుకు సమాధానంగా డిఆర్ఎం లోకోపైలట్‌లను ఇక్కడ నుండి తొలగించడం లేదని, కొన్ని సిఫారసులు వచ్చిన నేపథ్యంలో వారిని మార్చడం జరిగింది. మేము ఇక్కడ నుండి ముందులాగే కార్యకలాపాలు జరుగుతాయని ఆయన అన్నారు. ఇక్కడ పరిశ్రమ విషయం తన పరిధిలో లేదని, మా పైఅధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌స్థాయి అధికారులం, మండలంలోని అధికారులు పాల్గొన్నారు.

## నేడు విశ్వం కళాశాలలో 2కె-23

కురబలకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :

కురబలకోట మండలం కదిరిరోడ్డులో వెలసిన విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆగమన 2కె-23 ఫ్రెషర్స్‌డేను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. శనివారం ఉదయం 10గంటలనుంచి ఈకార్యక్రమాన్ని విశ్వ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## వివాహం కోసం రూ.25వేలు సహాయం

బద్వేలు అర్బన్, అక్టోబర్20 ప్రభాతవార్త :



తండ్రిలేని నిరుపేద మైనార్టీ బాలిక వివాహం కోసం బద్వేలు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నూరుల్లా షంషీర్, పఠాన్ మౌలాలి (రైస్ బిజినెస్), హుస్సేన్ పీర్, కరిముల్లా, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ మహమ్మద్ ఉమర్ సహాయంతో 25 వేలు నగదును వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ మదీనా దస్తగిరి చేతుల మీదుగా శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటూ వారికి అవసరమైన సమయాలలో చేయూతనివ్వడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. నిరుపేద మైనార్టీ యువతి వివాహనికి పలువురు సహృదయంతో ముందుకు వచ్చి రూ.25వేలు ఆర్తిక సహాయం అందించడం సంతోషకరమన్నారు.

## బడి బయట పిల్లలపై స్పెషల్ డ్రైవ్

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 20, ప్రభాతవార్త:

కడప నగరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి బడి బయట పిల్లలపై స్పెషల్ డ్రైవ్ ఇంటింటి సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాల మేరకు కడప అర్బన్ ప్రాంతంలో గత సంవత్సరం 8వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు అనేక కారణాల వల్ల బడికి 9వ తరగతిలో చేరకపోవడంతో మళ్లీ అదే పాఠశాలలో చేర్పించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వీరందరిని పాఠశాలలో చేర్పించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి విద్యార్థులను ఇంటి వద్దకు వెళ్లి వారితో మాట్లాడి పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల వయసు గల ప్రతి విద్యార్థి పాఠశాలలో తప్పనిసరిగా నమోదు చేయాలని విద్యాభ్యాసం పూర్తి చేయాలని ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు మిగిలిన సిబ్బంది అందరూ సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆల్టర్నేటీవ్ స్కూలు కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, ఓపెన్ స్కూలు కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, సీఆర్ఎంటీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలలో గెలుపు ఓటములు సహజం

జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ అమరేంద్ర

పీలేరు, అక్టోబరు 20 ప్రభాతవార్తః



ఆటల పోటీలలో గెలుపు ఓటమిలు సహజమని అనంతపూర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ అమరేంద్ర అన్నారు. పీలేరు నియోజకవర్గంలోని కేవి.పల్లె మండల కేంద్రంలో బుధ, గురువారాలు రెండు రోజులు జరిగిన 6వ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ 23 పోటీలలో అనంతపురం జిల్లా నుంచి బాలబాలికల జట్లు పాల్గొన్నాయి. బాలబాలికలు హోరాహోరీగా పోరాడి సెమీ ఫైనల్ వరకు వెళ్లి వెనుదిరిగారు. అనంతపూర్‌కు తిరిగి వెలుతున్న క్రమంలో పీలేరు రైల్వేస్టేషన్‌లో అనంతపురం జిల్లా షూటింగ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అమరేంద్ర బందం స్థానిక మీడియాతో మాట్లాడుతూ జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తున్న జట్లుపై పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి జట్లతో తలపడి మంచి ప్రతిభ చూపి సెమీఫైనల్ వరకు వెళ్లగలిగారన్నారు. నెక్స్టుటైమ్ విజేతలుగా నిలిచేందుకు తమ బాలికల జట్లుకు తగినంత తర్ఫీదు ఇస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీలు సంతప్తికరంగా ఉన్నాయన్నారు. ఎలాంటి లోటుపాట్లు కలకుండా అన్ని సౌకర్యాలు కల్పించినందుకు మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతిరెడ్డి, రాష్ట్ర షూటింగ్ బాల్‌కార్యదర్శి పరశురాముడు, రమనారెడ్డి, నరేష్, నాగరాజు, కేవి.పల్లె జడ్పీహెచ్ఎస్ వైవి.రమణ తదితరులుకు కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ప్రసన్నకుమార్‌రెడ్డి జాయింట్ సెక్రటరీ అఖిల్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, సిద్ధ ధనుంజయ బాలబాలికల జట్లు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

పులివెందుల, అక్టోబరు 20, ప్రభాతవార్త :



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిలు అన్నారు. పులివెందులలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఒపిఎస్ అమలు కోసం యుటిఎఫ్ నేతలు నిరాహార దీక్ష

శిబిరాన్ని తొలగించిన ఎంపిడిఒ



రాజంపేట అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త

సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఐక్య ఉపాధ్యాయ సంఘం(యుటిఎఫ్) డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో నిరవధిక నిరాహార దీక్షలు యుటిఎఫ్ ప్రారంభించింది. ఈ దీక్షలో యుటిఎఫ్ నేతలు వి.నాగేంద్ర, డి.చెంగల్‌రాజు, కె.పాపయ్య, కె.రామచంద్ర, కె.ఉదయ్‌భాస్కర్, ఎన్.విశ్వనాథ్, ఎం.నరసింహారావు, ఎస్.రఫీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరాదీక్ష శిబిరాన్ని తొలగించాలని ఎంపిడిఒ ఉపాధ్యాయులను కోరారు. నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని ముందుగానే అనుమతి కోరామని ఉపాధ్యాయులు స్పష్టం చేసినా బలవంతంగా శిబిరాన్ని ఎత్తివేయించారు. నిరాహార దీక్షలకు సిఐటియ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు యుటిఎఫ్ నేతలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడానికి సమిష్టి కృషి

– ఎంఈవో త్యాగరాజు

తంబళ్లపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలంలో బాల్య వివాహాలు అరికట్టడానికి అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పని చేయాలని ఎంఈవో త్యాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలతో వారి భవిష్యత్తు అన్ని రకాలుగా తిరోగమనం అవుతుందని కావునా బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. తద్వారా వచ్చే అనర్థాలు వివరించాలని సూచించారు. ముఖ్యంగా మహిళా పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాలు వారి భవిష్యత్తుకు అవరోధంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఐకేపీ ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక లోక్ అదాలత్

కడప లీగల్, అక్టోబరు 20, ప్రభాతవార్త:

ఈనెల 21వ తేదీ శనివారం ప్రత్యేక లోక్ అదాలత్‌ను వినియోగించుకొని న్యాయం పొందాలని జిల్లా న్యాయమూర్తి శ్రీమతి జి.గీత ఒక ప్రకటనలో తెలిపారు. మోటారు వాహనాల ప్రమాదాలకు సంబంధించిన కేసులు, రెవెన్యూ కేసులు మాత్రమే రాజీ చేసుకోవచ్చన్నారు. మరింత సమాచారం కోసం 08562-258622, 244622 నంబరును సంప్రదించాలన్నారు.

## సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



బ్రహ్మంగారి మఠం, అక్టోబర్20 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారని అలాగే శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా పెళ్లికాని యువత బిందెసేవ చేపట్టి ఆర్యవైశ్య కుటుంబానికి వెళ్లి ఎంతో వైభవంగా నిర్వహించామని అమ్మవారి శాల అధ్యక్షులు బన్నూరు క్రిష్ణమూర్తి, యువజన సంఘం అధ్యక్షులు యాదాళ్ల వెంకటసుబ్బయ్యలు తెలిపారు. ఈ బిందె సేవలో అమ్మవారే స్వయంగా మా ఇంటికి వచ్చిందని ఆర్యవైశ్యులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు చేస్తే సకల పాపాలు తొలగిపోతాయని వారి నమ్మకం. శుక్రవారం అమ్మవారికి ఉభయదాతలుగా యాదాళ్ల వెంకటసుబ్బయ్య, వారిసతీమణి కళ్యాణి, గాదంశెట్టి బాల గుర్రయ్య, సతీమణి సౌజన్యకుమారి, యాదాళ్ల సురేంద్ర సతీమణి సరస్వతి , సుంకు శేఖర్‌బాబు సతీమణి, లక్ష్మిదేవి, ముచ్చర్ల రాధాక్రిష్ణ దంపతులు అమ్మవారి సేవలో తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల శేషయ్య, అయ్యప్ప సురేష్‌బాబు, మునగనూరి వెంకటేశ్వర్లు, దుగ్గిశెట్టి గురవయ్య,మాకం సుధాకర్,ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా ఉత్సవాలు

గోపవరం,అక్టోబర్ 20 ప్రభాతవార్త;



మండలంలోని నెల్లూరు బద్వేలు ప్రధాన రహదారిలో వెలసిన మహిమాన్వీత శ్రీ సిద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం భక్తి శ్రద్దలతో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దశరా ఉత్సవాలలో బాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు.సోమేసుల రాగసుదా, సిద్వేశ్వరప్రసాద్‌ల ఆద్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది,ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందచేసారు.భక్తులకు కొంగు బంగారం అయిన ఈ తల్లిని దరి ్శంచుకొ న్నంత మాత్రానే ్న ఎన్నో విదాలైన కష్టాలు తొలగిపోతున్నాయి.ప్రతి రోజు అధిక సంఖ్యలో ఈ తల్లిని భక్తులు దర్శించుకోని తరీస్తూంటారు.భక్తుల పాలిట వరంగా మారిన శ్రీ సిద్దమ్మతల్లికి ప్రతినిత్యం మొక్కులు చెల్లించు కోవడం పరిసర గ్రామీణులకు పరిపాటిగా మారి ంది.

## ఆరోగ్యానికి వరం ఆయుష్మాన్ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ

రాయచోటి రూరల్. అక్టోబరు 20, ప్రభాతవార్త:



ఆయుఇష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ఆరోగ్యానికి వరం లాంటిదని యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి అన్నారు. శుక్రవారం మాధవరం-2 గ్రామ సచివాలయంలో సచివాలయం కార్యదర్శి షేక్ షాజియా సుల్తానా ఏఎన్ఎంబీ శ్రీవిద్యలతో కలిసి గ్రామ వాలంటీర్లకు అభా కార్డులు ప్రజలకు పంపిణీ చేయమని అందజేశారు. ఈ పథకం కింద భారతదేశంలోని ఏదైనా ఎంపానెల్ చేయబడిన ఆసుపత్రులలో అభా కార్డు హోల్డర్, వారి కుటుంబ సభ్యులకు ఈ ఆయుష్మాన్ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సంవత్సరానికి ఉచితంగా రూ.5లక్షల వరకు వైద్యం పొందడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ షేక్ షహనాజ్ పర్వీన్, డిజిటల్ అసిస్టెంట్ బి.బాలకృష్ణ మరియు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష 317 మందికి వైద్య పరీక్షలు

దువ్వూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా 317 మందికి వైద్యులు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని దువ్వూరు జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు గాను జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారని తద్వారా ప్రజలు వైద్యసేవలు పొందాలన్నారు. ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఈ వైద్యశిబిరంలో డా.సురేష్‌బాబు, షమీరా, స్పెషలిస్టు డాక్టర్లు చరణ్‌కుమార్‌రెడ్డి, శ్యాంసుందర్ తదితరులు వైద్యసేవలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడపప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్, డిప్యూటీ తహసీల్దార్ ఆలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు

మదనపల్లె, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకరణలో పూజలు అందుకొన్నారు. దశరా మహోత్సవాల సందర్బంగా ఆరు రోజులుగా జరుగుతున్న అమ్మవారి వారోత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, ఉపాధ్యక్షులు దేవతాసతీష్, కోశాధికారి గిరిధర్, ఉపాధ్యక్షులు నవీన్, క్రిష్ణమూర్తి, ప్రవీణ్‌కుమార్‌లుప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయదారులుగా వాసవీక్లబ్ సభ్యులు వ్యవహరించారు. ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు జరిగాయి. అదే విధంగా నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




## సరస్వతి దేవి అలంకారంలో దుర్గా మాతాజీ

రామాపురం, అక్టోబరు 20, ప్రభాతవార్త:



శరన్నవరాత్రి నవరాత్రి శ్రీసద్గురు దర్గా మాతాజీ ఉత్సవాలు మండలంలోని నీలకంఠారావుపేట సమీపంలో ఉన్న శ్రీదర్బాసాయినగర్‌లో కొలువైన శ్రీసద్గురు దర్గా మాతాజీ సరస్వతి దేవి అలంకారంలోను, నీలకంఠారావుపేట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో సరస్వతి దేవి అలంకారంతో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చింది. బెంగళూరుకు చెందిన వేదపండితులతో ఉదయం నుంచి మహా గణపతి పూజలు, గంగపూజ, నవగ్రమాల పూజ, కలశస్థాపన, అభిషేకాలు, జపాలు, హోమాలు, తీర్థ ప్రసాదాలు, మహా మంగళహారతి భక్తులకు అందించారు. రాత్రికి శ్రీచక్ర పూజ కుంకుమార్చనలు చేశారు. పలు ప్రాంతాల నుంచి దర్బార్ సాయి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఓబుల్‌రెడ్డిగారిపల్లెలోనే చౌడేశ్వరిదేవి అమ్మవారికి శరన్నవరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు.

## మహాలక్ష్మీదేవి అలంకారంలో అనంతపురం గంగమ్మ

– వైభవంగా కొనసాగుతున్న దసరా ఉత్సవాలు

సంబేపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఊటుపాలెం అనంతపురం గంగమ్మ తల్లి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాలక్ష్మిదేవి అలంకారంలో శుక్రవారం దర్శనమిచ్చారు. దశవిధాలైన పాపాలను హరించేది కనుకే దశహరా అదే దసరాగా వాడుకలోకి వచ్చింది. దుష్టసంహారం ద్వారా ధర్మాన్ని నిలవడమే శరన్నవరాత్రి మహోత్సవాల్లో పరమార్థం. ఏటా అశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజు మొదలై అశ్వయుజ శుద్ధ దశమి వరకు వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. అక్టోబరు 15 నుంచి అక్టోబరు 23 వరకు ఉటుపాలెంకు చెందిన దసరా ఉత్సవ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా అనంతపురమ్మ రోజుకో అలంకారంలో దర్శనమిస్తోంది. ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు భక్తులను అనుగ్రహిస్తోంది. అనంతపురమ్మ తల్లి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు.

## శ్రీకాత్యాయనీదేవిగా శ్రీచౌడేశ్వరిదేవి

కేవి.పల్లె, అక్టోబరు 20 ప్రభాతవార్తః



మండలంలోని ఎం.వి.పల్లె పంచాయతీ జాంద్రపేటలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి దసరా ఉత్సవాలు శుక్రవారం శ్రీకాత్యాయని దేవి అలంకరించారు. అర్చకులు వేణుగోపాల్ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలుతో పాటు ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపినీ చేశారు. ఉభయదారులుగా రమేష్ దంపతులు రాధాకష్ణారెడ్డి, మహేష్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, మల్లికమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతి దేవిగా శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాళమ్మ దేవత

పీలేరు, అక్టోబరు 20 ప్రభాతవార్తః



స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వెలసిన శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాలమ్మ తల్లిని అర్చకులు కష్ణస్వామి, ఆంజినేయులు సరస్వతిదేవి అలంకరణ చేసి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులైనారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సీఎం జగన్ కృషి

వేంపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త :



రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు పేర్కొన్నా రు. శుక్రవారం వేంపల్లె 6వ సచివాలయ పరిధిలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్పెషలిస్టు డాక్టర్లతో కావాల్సిన వైద్యసేవలు అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్ చరిత్ర సృష్టిం చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చడమే కాకుండా చెప్పని అనేక హామీలు అమలు చేస్తున్న సీఎం జగన్ పాలన అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతిఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్టు వైద్యులు నిజాముద్దిన్, లక్ష్మిప్రియ, మమతప్రియ, పూజిత, ఆనంద్, వార్డు సభ్యులు నరసింహగౌడ్, సునీల్, వైకా పా యువనేత కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, పుల్లయ్యతోట నగేష్, గంగాధర్, వీఆర్వో రామాంజనేయులు, సచివాలయ కార్యదర్శి చరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బొలేరో - స్కూటర్ ఢీ : యువకుడు మృతి

బ్రహ్మంగారి మఠం, అక్టోబర్20 ప్రభాతవార్త :



మండలంలోని బద్వేలు- మైదుకూరు జాతీయ రహదారిపైనఉన్న జడ్ .కొత్తపల్లె గ్రామ సమీపనా ఆర్. గొల్లపల్లె గ్రామానికి చెందిన పాలకొండయ్య (18) జి.వి.సత్రానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మైదుకూరు నుంచి నెల్లూరు వైపు బ్యాటరీల లోడుతో వెళ్తున్న గూడ్స్ బొలేరో అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బొలేరో ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం రోడ్డుపై ఆగి ఉన్న ఆటోపై పడిపోవడంతో ఆటో దెబ్బతింది.బి.మఠం పోలీసు వారు వచ్చి యువకుని మృతదేహాన్ని బద్వేలు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు.

## బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్

వేంపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త :



బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 1970 లో బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 25శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెం.1793 విడుదల చేసిందన్నారు. ఈ రిజర్వేషన్ల వల్ల లక్షలాది మంది బీసీలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది ఉన్నత జీవితాలు గడుపుతున్నారన్నారు. ఆ తరువాత కాలంలో బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సెంటర్లు, దోబీఘాట్‌లు, గొర్రెల బీమా, తదితర వాటిని కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందన్నారు. బీసీల పట్ల వైకాపా, టీడీపీలది కపటప్రేమ అని, బీసీల ఛాంపియన్లు మేమంటే మేము అని ఈ రెండు పార్టీలు డబ్బా వాయించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీ కార్పొరేషన్లకు నిధులు, విధులు, అధికారాలు ఇవ్వాలని వైకాపా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## వేంపల్లె వాసవిమాతను దర్శించుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త :



వేంపల్లెలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవిమాతను శుక్రవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దర్శించుకున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అర్చకులు ఇంద్రకంటి ప్రసాదశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని దుశ్శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఎంపీటీసీలు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి అలంకారంలో అంకాలమ్మతల్లి

పులివెందుల రూరల్, అక్టోబరు 20, ప్రభాతవార్త :



పులివెందులలోని అంకాలమ్మ ఆలయంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారిని సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత జగనన్నదే

మండల వైకాపా కన్వీనర్ యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, అక్టోబర్ 20(ప్రభాతవార్త):



ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్ఆర్‌సీపీ గాలివీడు మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి తెలిపారు. గాలివీడు మండల కేంద్రంలోని ఎస్‌కే ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశానుసారం గాలివీడు మండల వైఎస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు యదుభూషణ్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. వైకాపా నాయకులందరూ ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను సవివరంగా తెలియజేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై మంచి చేస్తున్న ప్రభుత్వం మీద చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం అనేక మంచి కార్యక్రమాలతో ప్రజల్లో ఆదరణ పొందుతుంటే ప్రతిపక్ష టీడీపీ నాయకులు అవినీతిలో కూరుకుపోయి జైలు పాలయ్యారని విమర్శించారు.కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, మండల జేసీ కన్వీనర్లు ఖాదర్‌మొహియుద్దీన్, వెంకటరెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహినీగా వాసాపి కన్యకా పరమేశ్వరీ

చిన్నమండెం, అక్టోబర్ 20(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ఆర్యవైశ్యబజారులో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వివిధ రకాల పుష్పాలతో జగన్మోహిని అలంకారం చేశారు. అభిషేకం మరియు సాయంకాలం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## జగనన్న సురక్షతో అందరికి ఆరోగ్యం

వైసిపి నాయకులు మేక జయరామిరెడ్డి

చిట్వేలి, అక్టోబరు 20 ప్రభాతవార్త



ప్రతిఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు మేక జయరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిమ్మయ్యగారిపల్లె పంచాయతి సచివాలయంలో సర్పంచ్ మేక ప్రసన్నేశ్వరి అధ్యక్షతన ఎంపిడిఒ శివరామిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంట ఆరోగ్యాన్ని కోరుకుంటూ సచివాలయాల పరిధిలో పెద్దఎత్తున వ్యాధులు నిర్ధారణ మందులు పంపిణీ చేయడం మునుపెన్నడూ చూడలేదని ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంపిడిఒ శివరామిరెడ్డి తెలియపరిచారు. డాక్టర్ అన్సారి, వైద్య సిబ్బంది బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలతో పాటు మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శివకుమార్, విఆర్‌ఒ శ్రీరాములు, పంచాయతి సెక్రటరి ఓబులేశు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పంచాయతి ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, అక్టోబర్ 20 ప్రభాతవార్త :

ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శమని, ప్రజల ఆరోగ్యం కోసం వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేస్తొందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం రూరల్ మండలం పొన్నేటిపాలెం విహెచ్‌సి పరిధిలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి సురక్ష క్యాంపుల్లో వైద్యం అందించేందుకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. క్యాంపుల్లో వైద్యచికిత్సలు పొందినవారికి నాణ్యమైన మందులను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. వివిధ రకాల జబ్బులకు సంబందించి వైద్యులు చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలతో పాటు గ్రామీణ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగు రెడ్డమ్మ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ చాంద్‌బీ, ఎంపిడిఒ భానుప్రసాద్, సర్పంచ్ మల్లికార్జున, వైస్‌సర్పంచ్ మల్‌రెడ్డి, ఎంపిటిసి భారతి క్రిష్ణారెడ్డి, మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, పోలీసులు, వైసిపి నాయకులు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంగళగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



బద్వేలు అర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త :

పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం మంగళగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటి ధర్మకర్త ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్ , అధ్యక్షులు దేవతి సురేంద్ర,సెక్రటరీ ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు చిప్పగిరి ఆంజనేయులు, దేవతి సుధాకర్, ట్రెజరర్ దేవతి మల్లికార్జున,వైస్ ప్రెసిడెంట్లు ఓబుళశెట్టి చిన్న సుబ్బరాయుడు, తిరువీధి లక్ష్మణరావు, వడ్లపూటి నాగభూషణం, యువజనసంఘం అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రసిడెంట్ సాయి కార్తీక్, గౌరవాధ్యక్షులు పత్తి సాయి పవన్, అడ్వయిజర్ మిట్టా సాయికుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఒరుగంటి సాహస్ మిత్ర తో పాటు పలువురు కమిటి సభ్యులు వేదపండితులు ఒరుగంటి సీతారామశాస్త్రి, ప్రసాద్(అప్పి) తో పాటు పలువురి ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్రనామార్చనతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రికి మంగళగౌరి అలంకారంతో పాటు వివిధ రకాల గాజులతో అమ్మవారికి చేపట్టిన అలంకరణ పలువురు భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక ఉభయదాతలుగా పత్తిరాజా గారి శ్రీనివాసులు, సతీమణి సుజాత, కుమారులు సుదర్శన్, చరణ్‌లకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంల పాల్గొన్న భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కోదండ రామాలయంలో అనంత పద్మనాభ స్వామి శేషపాన్పు అలంకారం



బద్వేలు అర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త :

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శుక్రవారం దసరా ఉత్సవాలను ఆలయ కమిటి అధ్యక్షులు పేర్ల జనార్ధన్, సెక్రటరీ గుబ్బా వెంకటేశ్వర్లు , జాయింట్ సెక్రటరీ బచ్చునాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, గౌరవాధ్యక్షులు కొండపల్లి సుబ్బారావు, సలహాదారులు నూకల రెడ్డెయ్యతో పాటు వివిధ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం రాత్రి ఆలయంలో అనంత పద్మనాభ స్వామి శేషపాన్పు అలంకారం అలాగే వైభవంగా తోటోత్సవం వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు తోటోత్సవాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉభయదాతలుగా మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బత చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మిలతో పాటు పలువురు ఉభయ దాతలకు వారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మదల్లపల్లె సత్యం, సగళా నాగరాజ, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడు, సతీష్, వల్లంకొండు సత్యనారాయణ,చాటకొండు సుబ్బారావు,పబ్బతి సత్యనారాయణ, కొలిశెట్టి శివప్రసాద్‌రావు పాల్గొన్నారు..

## శ్రీ సంతాన లక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మహాలక్ష్మి దేవి

బద్వేలు అర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త :



దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మిదేవి ఆలయంలో శుక్రవారం ఆలయకమిటి అధ్యక్షులు పివిఎన్. ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి రమేష్, ట్రెజరర్ చీదళ్ల వెంకటసుబ్బయ్యలతో పాటు పలువురు కమిటి సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం శ్రీ సంతాన లక్ష్మిదేవిఅలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేక ఉభయదాతలుగా మెంటా నరసింహారావు కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో సత్కరించి వేదపండితుల మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు. పగలు ఉభయదాతలుగా కొలిశెట్టి నరసింహారావు , కొలిశెట్టి సాంబయ్య, చెవుల పెంచలయ్య, నూకల వెంకటేశ్వర్లు, యాదాళ్ల ఆంజనేయులు, కోటా చెంచుమదుసూధన్‌రావు, జూటూరు వెంకట సుమంత్‌కుమార్, సుంకు విజయభాస్కర్, మేడా చిన్న బ్రహ్మయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పబ్బతి హజరత్, చిందుకూరి సుధాకర్, పబ్బతి సత్యనారాయణ, మెంటా ప్రసాద్, సురేష్, పబ్బతి చక్రపాణి, పలువురు కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు. .

## సంక్షేమ పథకాల రథసారధి సీఎం జగన్

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త:



సంక్షేమ పథకాల రథసారధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో సభా భవనంలో స్థానిక మండల ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచులు వెంకట్, నారా యణరెడ్డి, సిద్దక నాగిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు కొండా ప్రసాద్‌రెడ్డి, దుర్గయ్య, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు సీమంతం చేయడం అదృష్టం

ఎంపి పివి మిథున్‌రెడ్డి

రాజంపేట అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త



ఆడపడుచులకు సీమంతం చేయడం అదృష్టమని రాజంపేట ఎంపి పివి మిథున్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఆకేపాటి ఎస్టేట్‌లో నిర్వహించిన సామూహిక సీమంతం కార్యక్రమంలో సుమారు 2 వేల మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలను ఎంపి మిథున్‌రెడ్డి, జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఎమ్మెల్సి రామసుబ్బారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు అక్షింతలతో ఆశీర్వదించారు. అమర్‌నాథ్‌రెడ్డి, ఆయన సతీమణి జ్యోతిలు ఆడపడుచులకు సాంప్రదాయంగా కానుకలు అందజేసి సీమంతాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ సీమంతం కార్యక్రమాలు, నేత్రవైద్య శిబిరాలు, తిరుమలకు పాదయాత్ర, నిత్యం అన్నదానం, రోటరీక్లబ్ ద్వారా వైద్యసేవలు, నిరంతరం అందించే అమర్‌నాథ్‌రెడ్డి సేవకు మారుపేరు అని పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో అలుపెరగని పోరాటయోధుడని పేర్కొన్నారు. అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. తమ సంపాదనలో తమశక్తి మేరకు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో ఛైర్మన్ ఝాన్సీరాణి, రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ అజయ్‌రెడ్డి, నియోజకవర్గంలోని పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.